# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 289 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | నవంబర్ | 29 -11 -2024 | వెల : .రూ. 5.00




## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

- అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)న్యూఢిల్లీ,
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. -మిగతా 2 లో



## మేడారం అభివృద్ధికి ప్రభుత్వం ఫోకస్

- ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- గద్దెల ప్రాంగణం విస్తరణకు చర్యలు
- రహదారుల అభివృద్ధికి ప్రణాళిక
- రూ.17.50 కోట్లు కేటాయింపుకు అడుగులు
- గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు సుముఖత
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,
మేడారం.. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన వన దేవతల క్షేత్రం. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో వనం కిక్కిరిసిపోతుంది. ఇటీవల నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి -మిగతా 2 లో

## రుణమాఫీ పేరుతో పంగనామాలు



- రైతు భరోసాకు ఎగనామం
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,
రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ -మిగతా 2 లో



## తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

- రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!
- పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

హైదరాబాద్,
తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. -మిగతా 2 లో

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం



ముంబై,
కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష -మిగతా 2 లో




## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలి

- తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి
- శుభ్రమైన వాతావరణంలో పౌష్టిక ఆహారం అందించాలి..
- జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం....
- వసతి గృహాల్లో జరుగుతున్న ఘటనలపై సీఎం రేవంత్ ఆగ్రహం...
- బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశం..
- పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. -మిగతా 2 లో



## పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

- తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కేఏ పాల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్,
పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న -మిగతా 2 లో



## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,
రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. -మిగతా 2 లో

# విద్యార్థులకు కన్నబిడ్డల చూడాలి

(మొదటి తరువాయి)

వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం ఫోకస్

(మొదటి తరువాయి)

వస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనుంది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించింది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు.దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధమవుతోంది. .మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల అధికారులతో సమీక్షించారు. గద్దెల ప్రాంగణం, మేడారం రోడ్ల విస్తరణకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రైవేటు ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. వాటికి అనుమతి రాగానే మాస్టర్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర–వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు–పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి–మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ–అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాలు విడుదల

**-మొదటి స్థానంలో నిలిచిన రోహిత్ ధోండ్గే**
**-వరుసగా రెండు, మూడు స్థానాల్లో హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్**




న్యూఢిల్లీ, నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ 2024 రాసిన అబ్యర్థుల మార్కులను గురువారం విడుదల చేసింది. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (మెయిన్) ఎగ్జామినేషన్, 2024కు హాజరైన అభ్యర్థులు యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ ద్వారా తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. యూపీఎస్సీ ఈఎస్ఈ మెయిన్స్ ఫలితాలు 2024 నవంబర్ 23న విడుదలయ్యాయి. మొత్తం 206 మంది అభ్యర్థుల నియామకానికి సిఫార్సు చేయగా, వారిలో 92 సివిల్ ఇంజనీరింగ్, 18 మెకానికల్ ఇంజనీరింగ్, 26 ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 70 మంది ఇ అండ్ టి ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. ఎంపికైన వారిలో జనరల్ కేటగిరీలో అత్యధికంగా 71 మంది, ఓబీసీల్లో 59 మంది, ఎస్సీల్లో 34 మంది, ఈడబ్ల్యూఎస్ లో 22 మంది, ఎస్టీల్లో 20 మంది ఉన్నారు. కాగా యూపీఎస్సీ ఈఎస్ఈ 2024 మెయిన్ లో ఉత్తీర్ణత సాధించిన వారిలో రోహిత్ ధోండ్గే మొదటి స్థానంలో నిలవగా, హర్షిత్ పాండే, లక్ష్మీకాంత్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్ష జూన్ 2024లో జరిగింది, ఇంటర్వ్యూ లేదా పర్సనాలిటీ టెస్ట్ అక్టోబర్ 7, 8, 9, 10, 14, 15, 16, 17, 18, 21, 22, 23, 24, 25, నవంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండో షిఫ్ట్ చొప్పున రెండు షిఫ్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలో 251 ఖాళీలను భర్తీ చేయనుంది.

## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

(మొదటి తరువాయి)
ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024–25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

(మొదటి తరువాయి)

## పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే సదరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

(మొదటి తరువాయి)

దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## రుణమాఫీ పేరుతో పంగనామాలు

(మొదటి తరువాయి)

లో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## నేడు దీక్షా దివస్..

**-తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు**
**-అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**

హైదరాబాద్,నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో వరికుప్పల మంగమ్మ (కీ.శే) వైఫ్ ఆఫ్ రాములు కు సిఎంఆర్ఎఫ్ ప్రభుత్వ పథకం కింద మంజూరు అయిన అరవై వేల రూపాయల చెక్కులు హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేషమల్ల, కృష్ణ ఆంజనేయులు, అనిల్ కుమార్, కొండల్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ పథకం రైతులకు ఎంతో మద్దతు ఇస్తుందని, వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఇది ఒక మంచి అవకాశం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

## రామచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ నవంబర్ 28( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

వెల్దండ మండల కేంద్రంలో కొన్ని రోజుల క్రితం రామచంద్రయ్య అనారోగ్యంలో మృతి చెందడం జరిగింది.బాధిత కుటుంబాన్ని వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి షావుకా రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు నా సహకారము ఎల్లప్పుడు ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్ట యాదయ్య,తుంగ శీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## వధువు వివాహానికి పుస్తే మెట్టెలు



షాద్ నగర్,28 నవంబర్(నీలగిరి ఎక్స్ ప్రెస్):

నిరుపేద కుటుంబానికి చెందిన రమాదేవి యువతి వివాహానికి గురువారం గ్రామ మాజీ సర్పంచ్ పద్మ నరేందర్ రెడ్డి పెళ్లి కానుకగా దాదాపుగా 25 వేల రూపాయల విలువ గల పూస్తే మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని కాంసాన్ పల్లి గ్రామానికి చెందిన గూడెం వెంకటయ్య కూమార్తె రమాదేవి పెళ్లికి గ్రామ మాజీ సర్పంచ్ పద్మ నరేందర్ రెడ్డి హాజరై నూతన వదువు రమాదేవి కి ఆశీర్వదించారు. గ్రామంలో ఏ ఇంట ఆడ బిడ్డ పెళ్లి జరిగిన గ్రామ మాజీ సర్పంచ్ పెద్ద మనుస్సుతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుతుంది. ఇప్పటి వరకు సుమారు చాలా మందికి పైగా పెళ్లికానుకను అందజేసి ఇతర గ్రామాలకి ఆదర్శంగా నిలుస్తున్నారు.మాజీ సర్పంచ్ మంచి మనస్సుకు గ్రామ స్థులు, మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామమాజీ వార్డ్ మెంబర్ గొల్ల వెంకటయ్య గూడెం అంజయ్య,మాల అంజయ్య, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తోనే శారీరక, మానసిక వికాసం

**-సినీ హీరో సుమన్**



షాద్ నగర్,నవంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):

కరాటే తోనే విద్యార్థులకు, యువతకు శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడుతాయని సినీహీరో, కరాటే కింగ్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు హైదరాబాద్ లో సినీహీరో సుమన్ ను కలిశారు. అహ్మద్ మాస్టర్ హీరో సుమన్ ను శాలువా, పూలమాల తో సత్కరించారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు విద్యార్థులకు హీరో సుమన్ సర్టిఫికెట్ లు అందజేసి అభినందనలు తెలియజేశారు. కుంగ్ ఫు లో మంచి ప్రావీణ్యం సంపాదించి తల్లిదండ్రులకు,ఊరికి, రాష్ట్రనికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఆరోగ్యం, విద్య కోసం పరిశ్రమల సహకారం కావాలి





**– అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

రంగారెడ్డి కలెక్టరేట్ 28, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జిల్లాలో ఆరోగ్యం, విద్య రంగాల్లో మరింత అభివృద్ధి కోసం పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద ముందుకు రావాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రధాన పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ సింగ్ మాట్లాడుతూ, “విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పాఠశాలల కోసం ఫర్నిచర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులకు అవసరమైన వసతులు అందించడంలో పరిశ్రమలు తమ బాధ్యత నెరవేర్చాలి. జిల్లా ప్రజల ఆరోగ్యం, విద్య కోసం పరిశ్రమల భాగస్వామ్యం కీలకమైనది,” అని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తన సేవా మనోభావంతో పరిశ్రమల ప్రతినిధులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సిఎస్ఆర్ కింద సహకారం అందిస్తున్న పరిశ్రమల పాత్రను ఆమె అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

-పాఠశాలలు,గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి..

-విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి...

-జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం..

-వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం..

-బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు....



హైదరాబాద్,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# జహీరాబాద్ లో ఘనంగా టిడిపి సభ్యత్వాల నమోదు

జహీరాబాద్,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి రాష్ట్ర రాజకీయాలతో పాటే జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందనీ ఆవిర్భవించిన 9నెలల్లోనే నాటి ఆంధ్రప్రదేశ్ లో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. జహీరాబాద్ లో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 సంవత్సరం కార్యక్రమానికి బక్కని నర్సింలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా, 10 వేలు అత్యవసర సాయం కింద వర్తిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీనీ నమ్ముకున్న వారికి మంచే జరిగిందని వివరించారు. జహీరాబాద్ లో టిడిపి కార్యకర్త మరణిస్తే అతని భార్య మంజుల ఆమె బిడ్డ గాయత్రిని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ద్వారా మంచి విద్యను అందించారని బీటెక్ వరకు చదువుకొని ఆ తర్వాత సాఫ్ట్వేర్ ఉద్యోగంలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. అదేవిధంగా 2015లో బసమ్మ అనే మహిళకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా సభ్యత్వంగా లభించిందని గుర్తు చేశారు. సభ్యత్వం చేయడం ద్వారా కార్యకర్తకు అనుకొని పరిస్థితుల్లో ఏదైనా జరిగితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ప్రమాద భీమా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రస్తుతం తెలంగాణలో 50వేల 500 సభ్యత్వాలు జరిగాయని వివరించారు. తెలంగాణలో సభ్యత్వల నమోదు పెరుగుదలకు మంత్రి నారా లోకేష్ బాబు కృషి ఉందని ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్ర జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ఉరవడిని సృష్టించుకున్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో నేటికీ ప్రజల్లో మంచి ఆదరణ అభిమానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ తిరుముకపాద సురేష్, పట్టణ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రతిఒక్కరూ సహకరించాలి

**- DSP జి.రవి.**

-సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద సాయంత్రం సమయంలో ట్రాఫిక్ నియంత్రణను ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎస్పి రవి.




సూర్యాపేట,నవంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా సహకరించాలని సూర్యాపేట డీఎస్పి రవి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో సాయంత్రం ఆకస్మికంగా కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా దృశ్యా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డీఎస్పి వెంట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన జ్యోతిరావుపూలే

**కద్దాల్,నవంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కద్దాల్ మండల కేంద్రంలో ఈరోజు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కద్దాల్ బీసీ సంక్షేమసంఘం మరియు యువజనసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,గొప్ప సంఘసంస్కర్త,మహిళల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని,ముఖ్యంగా 1850 వ సంవత్సరం కాలంలో మహిళలు విద్యకు నోచుకోకుండా సమాజానికి చాలా దూరంగా బ్రతికేవారు వారి యొక్క అభ్యున్నతి కోసం ఆ కాలంలోనే విద్యాసంస్థలు నెలకొల్పి మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా పాల్గొన్న నాయకులు ఆయన సేవలు కొనియాడారు. ఈసందర్భంగా నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వృద్ధులకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కద్దాల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మూడ రవి,యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ళ రాఘవేందర్,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,గురిగళ్ల లక్ష్మయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ నరేష్ నాయక్ నాయకులు లాయక్ అలీ,పాండు,టీక్ లాల్,హీరాసింగ్, రాము,భరత్,శ్రీకాంత్, రాంచందర్ ,కొప్పుకృష్ణ, ఒగ్గు మహేష్,క్యామ రాజేష్ ,డైరెక్టర్ చందు,లక్ష్మణ్, మాధవులు, జగన్, మహేందర్ గౌడ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## షాద్ నగర్ లో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

-నూతన ప్రారంభోత్సవం సందర్భంగా హాస్పిటల్లో పూజా కార్యక్రమాలు

-ప్రారంభోత్సవం మరియు పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి

**షాద్ నగర్,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానవుని దేహం ఎన్నో అవయవాలతో పరిపూర్ణమైనదని, మానవుని శరీరం సక్రమంగా పని చేయాలంటే శరీరంలో గల నరాలలో రక్త సరఫరా మెరుగ్గా జరగాలని, అంతర్గత, భాహ్య అవయవాల కన్నా శరీరంలోని నరాలకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందని, నరాలకు సంబంధించి ఏదైనా వ్యాధులు వచ్చినప్పుడు దానిని గుర్తించడం చాలా కష్టతరమైన పని, అలా నరాల వ్యాధులతో బాధపడేవారు మహానగరమైన హైదరాబాద్ కు వెళ్లే వారిని, ఇకనుంచి ఆ ఇబ్బంది లేకుండా మన షాద్ నగర్ లోనే పూర్తి చికిత్స చేయించుకోవచ్చని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈరోజు షాద్ నగర్ పట్టణంలో పరిగి రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం మరియు పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నరసింహ, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.





## మొగిలిగిద్ద ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

-మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ని సన్మానించిన ఆలయ కమిటీ

-కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి



**ఫరూఖ్ నగర్,నవంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం మొగలి గిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి కలసి హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రజలందరూ షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి , గ్రామస్తులు వెంకటయ్య, వెంకటేష్, రాజు, మురళీ మోహన్ అప్పి, యదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంగూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ



**వంగూర్,నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూర్ మండల పరిధిలోని ఉల్పర గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వారికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వంగూర్ ఎమ్మార్వో మురళీమోహన్, ఎండిఓ విజయ భాస్కర్, ఏపిఎం చంద్రయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నర్మదా జనార్ధన్, గ్రామ అధ్యక్షురాల్లు లక్ష్మమ్మ, కాశమ్మ, మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఈ కేంద్రం ఎంతో మద్దతు ఇస్తుందని, వారి సంక్షేమానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు.

## బస్సు పాస్ లు పంపిణీ



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి సహాకారంతో 50మంది దివ్యాంగులకు. కూర్మిద్ద గ్రామానికీ చెందిన దివ్యాంగుడు మల్కాపురం శివశంకర్ ఆద్వర్యంలో ఆర్టీసీ హైద్రాబాద్ డిపో 2 అధికారులు కూర్మిద్ద గ్రామ పంచాయితీ లో కార్యదర్శి మహేష్ చేతుల మీదగా డిస్టిక్ బస్సుపాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ ఆర్టీసీ డిపో 2 అధికారులు నాయిని అంజయ్య, శివరాజ్ గౌడ్, మహేందర్, సుజాత, బాలమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నార్ణు.

## టీచర్లు నిరసన కార్యక్రమం



**వంగూర్ నవంబర్ 28( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వంగూరు మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈరోజు టీచర్లు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తమకు స్కేల్ వేతనాలు ఇవ్వాలని తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య పాల్గొని మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలు నెరవేర్చాలని నిరసన తెలపడం జరిగింది.

## మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి.





**అంబర్పేట్, నవంబర్ 28) నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్పేట్ నియోజకవర్గం అలీ కేఫ్ చౌరస్తా లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల, వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మరియు సిడబ్ల్యుసి మెంబర్ దీపా దాస్ మున్షి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి, తెలంగాణ కార్పొరేషన్ ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ ప్రదేశ్ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.


## టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్స్ ఉండవా?

**వనపర్తి,28 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం టెన్త్ పరీక్షల మార్కుల విధానంలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఒక సబ్జెక్టుకు ఇకపై 100 మార్కులకు పరీక్షలు నిర్వహించనుందని 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఇంటర్నల్స్కు 20 మార్కులు, రాత పరీక్షకు 80 మార్కులు ఇచ్చేవారు. గ్రేడింగ్ విధానంలో ఫలితాలు ఇస్తున్న నేపథ్యంలో ఇంటర్నల్ మార్కులు అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇంటర్నల్ ప్రాజెక్టు వర్క్ చేయించి మరో మూడు నెలల్లో పరీక్షలు ఉండగా ఇప్పుడు పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల కొంత ఆందోళన గురవుతున్నట్లు పలువురు భావిస్తున్నారు దీనిపైన విద్యాధికారుల నుంచి అధికారిక సమాచారం రాలేదని కొందరు ఉపాధ్యాయులు అంటున్నారు.

## రామరాజ్య స్థాపన కోసం అందరూ పాటుపడాలి

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి


-శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మొగిలిగిద్ద గ్రామంలో శ్రీసీతారామ ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దేపల్లి అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెంకటేష్ గుప్త, ప్యాట అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు. అదేవిదంగా హిందూ ధర్మం వైపు అందరూ నిలబడాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని, భవిష్యత్ లో రామ రాజ్య స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని కోరారు. అదేవిదంగా ఆలయ నిర్మాణం భాగమైన దాతలను, సహకరించిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, పూల నర్సింహా, పిల్లి బాబు, సురేష్, శివ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో చోటుదాక్కాలి

- రామకృష్ణ యాదవ్



**ఎల్బీనగర్ నవంబర్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మంత్రివర్గంలో చోటు దక్కాలని యాచారం మండలం మాజీ వైస్ ఎంపీపీ గంజి రామకృష్ణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## షాద్ నగర్ లో కార్తీకమాస లక్ష దీపోత్సవము కార్యక్రమం ప్రారంభం





**షాద్ నగర్ ,నవంబర్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షాద్ నగర్ లో గురువారం నుండి మూడు రోజుల పాటు శ్రీ ఛత్రపతి శివాజీ కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ అద్వర్యం లో హాజీపల్లి రోడ్ గౌరి గార్డెన్ ముందర ఏర్పాటు చేసిన కార్యక్రమం మొదటి రోజు ఘనంగా ప్రారంభించారు. శివ మారుతి అయ్యప్పస్వామి ఆలయ పురోహితులు రవిశర్మ శ్రీమతి మాధురి గార్ల కూతురు రాగిణి కూచిపూడి నృత్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం.





**సూర్యాపేట, నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బాప్టిస్ట్ చర్చ్ లో పోలసమాజ సంఘముల పాస్టరమ్మల క్రిస్మస్ ఆరాధనా ఘనంగా నిర్వహించారు. 52సంఘముల వారు పాల్గొని ఆదేవా దేవుడి అయినా యేసు క్రీస్తు జన్మదినాన్ని జరుపు కున్నారు. ఈ సందర్భంగా సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రపంచం అంతా జరుపుకునే ఒకే ఒక్క పండుగ క్రిస్మస్ అని కన్య గర్భమున జన్మించిన యేసు క్రిస్తు లోక పాపముల కొరకు మానవ జన్మ ఎత్తి తన ప్రాణం సైతం అర్పించిన వాడు యేసు క్రిస్తు అని ఇతని మార్గంలో నడిచి మనం మన కుటుంబం ప్రపంచం మొత్తం శాంతి సమాధానంలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్ట్రమ్మల కు స్త్రీల సమాజం వారు బహుమతులు అందజేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీల సమాజం అధ్యక్షులు పెద్దపంగ కవిత పాస్టర్ సుధాకర్ బాప్టిస్ట్ చర్చి సంఘ అధ్యక్షులు జాన్ సుమిత్ర గౌరవ అధ్యక్షులు మత్రి నెహెమ్యా సంఘ సభ్యులు స్త్రీల సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి





**వనపర్తి,28 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** గద్వాల మాజీ ఎం.ఎల్. ఎ కీర్తిశేషులు గట్టుభీముడు కుమార్తె రామేశ్వరి వివాహం ఈశ్వర్ తో,గురువారం జరిగింది, పానగల్ మండలంలోని బుసిరెడ్డిపల్లి టిఆర్ఎస్ నాయకుడు కృష్ణయ్య కుమారుడు శ్రీకాంత్ వివాహం జోష్నతో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి, పృధ్వీరాజ్, చంద్రశేఖర్ నాయక్, గద్వాల మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని అలవాటు చేసుకోవాలి

–అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్






**వనపర్తి,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బుధవారం జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వనపర్తి నందు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగవార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యజీవితంలో ప్రతి అంశాన్ని తార్కిక ఆలోచనలతో పరిశీలించాలని ఏది గుడ్డిగా అనుసరించవద్దని శాస్త్రీయ వైఖరులను కలిగి ఉండాలని అయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభా గుర్తించబడుతుందని, ప్రోత్సహించడం మూలాన వాళ్ళు ఆసక్తికరంగా ఆలోచన శక్తిని పెంచుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిబ్బంది మహానంది చంద్రశేఖర్, యుగంధర్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నరేందర్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీఎంఓ యుగంధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, జై వి వి నాయకులు నారాయణ జ్యోతిర్మయి, నాగశేషి, అక్బర్,ఆడం శ్రీనివాసులు, పలు పాఠశాలల గైడ్ టీచర్స్, 120 మంది విద్యార్థులు హాజరైనారు.

## గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి పూలే

–స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్





**వనపర్తి,28 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా ప్రజల నుంచి నీరాజనాలు అందుకున్న వ్యక్తి జ్యోతిరావు పూలే అని వనపర్తి జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ అన్నారు. నవంబర్ 28 జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంస్కరణ ఉద్యమాలకు నిలువెత్తు నిదర్శనం మన జ్యోతి రావు పూలే, ఆయన తుది శ్వాస విడిచే వరకు సమాజ సంస్కరణ ఉద్యమాలపై పోరాడినాడని, మనందరికీ ఒక గొప్ప స్ఫూర్తి దాత అని, ఆయన చేసిన సంస్కరణలు లింగ వివక్ష జాతి వివక్ష లేకుండా సమసమాజ స్థాపనకు ఎంతగానో ఉపయోగపడతాయని, భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని అన్నారు.

## రైతు సదస్సుకు తరలిన రైతులు





**వంగూర్,నవంబర్ 28( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా జరుపుకుంటున్న రైతు పండుగలో భాగంగా తెలంగాణ ప్రభుత్వము రైతు సమస్యల దృష్టిలో ఉంచుకొని రైతులు గిట్టుబాటు ధరల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వము ఒక అడుగు ముందుకేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇదివరకే రైతు సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈరోజు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జమిస్తాపూర్ లో నిర్వహించిన రైతు సదస్సుకు వంగూర్ మండల కేంద్రం నుండి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు జైపాల్,వినోద్ వర్మ,అనిల్ ,రేణుక, అనిత ,హరిణి ,ప్రేమ్ కుమార్ ,శ్రావణి కవితతో పాటు వంగూరు మండల కేంద్రంలోని పెద్ద ఎత్తున రైతులు పాల్గొనడం జరిగింది.

# అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే.

–సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్,నవంబర్ 28 (నీలాగిరి ఎక్స్‌ప్రెస్):** బడుగులకు విద్య నేర్పిన ఆశ జ్యోతి అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతిరావు పూలే అని సిఐటి యు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను దళితులను బహుజనులను బానిసలుగా చేసి అక్షరానికి ఆస్తికి దూరం చేసి అనేక వివక్షలకు గురిచేసిన మనువాదంపై తిరుగుబాటు చేసి ప్రకృతిలో సగభాగమైన స్త్రీని బానిసగాచేసి ఆ బానిసత్వం నుండి విముక్తికై ఈ దేశంలో స్త్రీకి చదువు నేర్పాలని అది తన ఇంటి నుండే ప్రారంభం కావాలని మొదటగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి ఆమె ద్వారా అన్ని వర్గాల స్త్రీలకు చదువు చెప్పాలని అగ్రవర్ణాల నుండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంచుకున్న మార్గాన్ని వదల లేదని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనువాదానికి మనుస్మృతికి వ్యతిరేకంగా పోరాడటమే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అన్నారు కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం మండల ఉపాధ్యక్షులు పసుల అంజయ్య, శ్రీనివాస్ గోపాల్, సిద్దు, వజీర్ షఫీ, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# పనికి సమాన వేతనం అందించాలి



**కడ్తాల్ ,28 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఈరోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల యొక్క సమస్యలపై టిఎస్యుటిఎఫ్ కడ్తాల మండల శాఖ సందర్శించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్ట్ ఆదేశాలు ఉన్న నేపథ్యంలో వారికి మినిమం బేసిక్ పే ఇవ్వాలని ,స్పెషల్ ఆఫీసర్ కి ప్రిన్సిపాల్ కు అందించే వసతులు, వేతనం కల్పించాలని వారికందరికీ సెలవులు ఇతర ఉద్యోగుల మాదిరిగానే ఇవ్వాలని ,ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగ భద్రత కల్పించి వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణను కొనసాగిస్తామని ,డిసెంబర్ 9 నుండి 13 వరకు ముఖ్యమంత్రి గారికి లేఖల ద్వారా ,డిసెంబర్ 22 నుండి 25వ తేదీ వరకు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించుట,జనవరి 7 న కలెక్టరేట్ కార్యాలయాల ముందు సామూహిక నిరాహార దీక్ష ,జనవరి 28 నాడు హైదరాబాద్ కేంద్రంలో మహా ధర్నా నిర్వహిస్తామని , ఫిబ్రవరి శాసనసభ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని మండల అధ్యక్షులు జంగయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎస్యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు కౌసల్య ,నాయకులు మల్లయ్య గౌడ్, భీముడు, నరసింహమూర్తి ,భాగ్యలక్ష్మి , యూ శుబ. ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పండుగను విజయవంతం చేయండి

**– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**ఆమనగల్లు,నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ నెల 30న మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ వద్ద నిర్వహించే రైతు పండగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.కల్వకుర్తి నియోజకవర్గం నుండి రైతు పండుగకు పదివేల మంది రైతులను తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఆమనగలు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ లో గురువారం ఆమనగల్లు ,కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు .సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు మహబూబ్ నగర్ లో ప్రభుత్వం రైతు పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు లాభసాటి విధానాలు వివిధ పంటల ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.చివరి రోజు 30వ తారీఖున కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని ఆయన తెలిపారు గ్రామాలలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు .ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మీ పేద విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల రూపకల్పనకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 256లో 20 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామాలకు తండాలకు బిటి రోడ్ల నిర్మాణానికి రూపాయలు 100 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటున అందిస్తుందని స్ప్రింక్లర్లు డ్రిప్పులకు పెద్ద ఎత్తున రైతు అందిస్తుందని ఆమనగల్లు,తలకొండపల్లి, మాడుగుల,కడ్తాల్ మండలాల రైతుల కోసం 1000 యూనిట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు,హై టెన్షన్ వైర్లు తొలగించడం కోసం 2.1 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఆమనగల్లు-మాడుగుల రోడ్డు వైండింగ్ లో ఇల్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం లేదా ఇందిరమ్మ ఇండ్లను బాధితులకు ఇవ్వాలని బాధితులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.సమావేశంలో పిసిసి సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ,మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాసరెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు జగన్ , మానయ్య, ఏఎంసీ డైరెక్టర్లు వస్తువుల శ్రీశైలం ,రమేష్ ,అజీమ్ ,కేఎన్ఆర్ సేవాదల అధ్యక్షుడు బాబా ,సీనియర్ నాయకులు విజయ్ , బాబా,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ గ్రామాపంచాయతి అభివృద్ధి భేష్

**-పల్లె ప్రగతి తో అద్భుత విజయాలు**

**-సిక్కిం రాష్ట్ర గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధుల అభినందన**




**కడ్తాల్,28 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ కేంద్రంలో గ్రామ పంచాయతీల పనితీరుపై రెండు రోజుల శిక్షణ పొందుతున్న సిక్కిం గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు గురువారం కడ్తాల్ గ్రామపంచాయతీని సందర్శించారు. టీం కోఆర్డినేటర్ జరీనా నేతృత్వంలో కడ్తాల్ గ్రామాపంచాయతిని సందర్శించారు. స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక అధికారిని ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ సొంత ఆదాయ నిధుల వివరాలను మరియు వ్యయాలను ప్రత్యేక అధికారిని వివరించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు, మంచినీటి వసతి ఏర్పాటులో తీసుకుంటున్న జాగ్రత్తలను వివరించారు. గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరును,పల్లె ప్రగతి, తెలంగాణకు హరితహారం, ప్రజాపాలన లాంటి కార్యక్రమ వివరాలను వారికి వివరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యం వివరాలను తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయతీలకు అందిన నిధుల వివరాలను మరియు వ్యయాలను తెలియజేసారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, స్వయం సహాయక సంఘాల దుకాణాలు మరియు గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మరియు పాలకవర్గాన్ని అభినందించారు. పలువురు సిక్కిం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కడ్తాల్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో రూపకల్పన చేయబడిన ప్రణాళిక మరియు అభివృద్ధి పనులు మిగతా గ్రామపంచాయతీలకు ఆదర్శవంతంగా నిలిచాయని తెలిపారు. కడ్తాల్ గ్రామపంచాయతీ ఇతర గ్రామపంచాయతీలకు ఆదర్శవంతమైన గ్రామపంచాయతీ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్ పాల్, ఐకెపి రాజేశ్వరి దేవి, మహిళా పొదుపు సంఘాల సభ్యులు, నాయకులు లాయక్ అలీ, మూడ అశోక్, చేగూరి మహేష్, క్యామ వెంకటేష్, కోశిక ఉపేందర్, కూకుట్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 29వతేదీ తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు

**- ఎంపీ రవిచంద్ర...**

**-అలుగునూరు వద్ద శుక్రవారం జరిగే సభకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు:**

**-'కేసీఆర్ చచ్చుడో- తెలంగాణ తెచ్చుడో" అని నినదిస్తూ దీక్షకు దిగిన చారిత్రాత్మక దినం: ఎంపీ రవిచంద్ర**

**-దివస్ ను అన్ని జిల్లా కేంద్రాలలో గొప్పగా నిర్వహిస్తున్నం: ఎంపీ రవిచంద్ర**

**-దీక్షా దివస్ సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్ కు పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా పార్టీ శ్రేణులు, ఉద్యమకారులకు ఎంపీ రవిచంద్ర పిలుపు.**



**ఖమ్మం, నవంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దీక్షా దివస్ ఇంఛార్జి, ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. దీక్షా దివస్ సందర్భంగా నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర పరిశీలించారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వ తేదీన "కేసీఆర్ చచ్చుడో- తెలంగాణ తెచ్చుడో"అని నినదిస్తూ ఆమరణదీక్షకు దిగారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. అది తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన, మరుపురాని రోజు అని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి ప్రజల 70ఏండ్లను కలను కేసీఆర్ సాకారం చేశారని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని వివరించారు. దీక్షా దివస్ ఇంఛార్జి, ఎంపీ రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీలతో కలిసి కొత్తగూడెం తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. దీక్షా దివస్ సందర్భంగా నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర పరిశీలించారు. పర్యవేక్షించారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఆ మహత్తరమైన రోజును, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నేటి తరానికి తెలియపర్చేందుకు గాను శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాలలో దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీ రవిచంద్ర తెలిపారు. దీక్షా శిబిరానికి బయలుదేరిన సందర్భంగా కేసీఆర్ ను పోలీసులు బలవంతంగా ఎత్తుకెళ్లిన అలుగునూరు వద్ద జరిగే సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో జరిగే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, ఉద్యమకారులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. సభ ప్రారంభం కావడానికి ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తామని, జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామని ఎంపీ రవిచంద్ర వివరించారు. సభలో ఉద్యమకారుల ప్రసంగాలు ఉంటాయని, వారిని సత్కరిస్తామని, మనమందరం కలిసి ఆత్మీయ విందు ఆరగిద్దామని ఎంపీ వద్దిరాజు చెప్పారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోరె భాస్కర్, చంద్రశేఖర్, బండి రాజు గౌడ్, ఎం.ఎస్.రాజు, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ



**వంగూర్, నవంబర్ 28: (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలో ప్రజా పాలనలో భాగంగా పనుల జాతర సందర్భంగా మిట్టేసాడు మరియు ఉల్లం పల్లి గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల ఎమ్మార్వో మురళీమోహన్, ఎంపీడీవో విజయ భాస్కర్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ



**ఇబ్రహీంపట్నం నవంబర్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండలం నక్కర్త – మేడిపల్లి ఉన్న హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ను ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు ఆకస్మిక తనిఖీ చేశారు .ఈసందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పలు రకాల సూచనలను పోలీసులకు తెలిపారు. పోలీసులు ప్రతి ఒక్కరు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ప్రజలకు అమూల్యమైన సేవలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణంరాజు , ఎస్ఐ తేజంరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, రైతులు పడే కష్టాలు తెలిసిన వ్యక్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా రైతులకు ఏదో ఒకటి చేయాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని కంకణం కట్టుకున్న ప్రతిపక్ష పార్టీకి మిగిలేది నిరాశ తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి మహా పడిపూజలో క్యామ మల్లేష్



**ఇబ్రహీంపట్నం నవంబర్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దండుమైలారం గ్రామంలో రావుల లింగం కురుమ స్వామి నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మెట్టు మహా పడిపూజా కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.